జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్


epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com


గురువారం | 24-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 138 పేజీలు: 4 వెల : రూ.7


# పోలీసులకు చిక్కిన 'కి' లేడీ



శ్రీకాకుళం, అక్టోబర్ 23 (వార్త): పోలీసులకు ముప్పతిప్పలు పెట్టిన కిలేడీ ఎట్టకేలకు పట్టుబడింది. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్‌లోకి చొరబడి ఫోన్లు, లాప్‌టాప్స్, ఇతర సామాగ్రి దొంగిలించిన యువతిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. ఆమె నుంచి కొంతమేర సామాగ్రిని రికవరీ చేశారు. వివరాల్లోకి వెళితే...

శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్లో ఇటీవల పోలీసులు కళ్ళు కప్పి పరారైన మహిళను పోలీసులు పెద్దపాడు వంతెన వద్ద బుధవారం అరెస్టు చేశారు. శ్రీకాకుళంలోని పలువురి ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతూ మామిడి గౌతమీ స్థానికులకు చిక్కింది. వారు శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించడంతో ఆమె వివరాలను సేకరించే క్రమంలో పోలీసుల కళ్ళు కప్పి ఆమె పరారైంది. దీనిని సవాలుగా తీసుకున్న పోలీసులు ఆమెపై నిఘా ఉంచి, వలపన్ని పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి కొన్ని విలువైన వస్తువులను స్వాధీనపరుచుకున్నారు. అనంతరం ఆమెపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆమెపై రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో చోరీ కేసు నమోదు అయింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఎస్సై రాము ఈ సందర్భంగా తెలిపారు.






# నేటి బాలలే రేపటి పౌరులు

## జిల్లా న్యాయ శాఖ సేవా అధికారి సంస్థ, కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు

శ్రీకాకుళం, అక్టోబర్ 23 (వార్త): నేటి బాలలే రేపటి పౌరులని జిల్లా న్యాయ శాఖ సేవా అధికారి సంస్థ, కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు శ్రీకాకుళంలోని నెహ్రూ రోడ్డులో బాల కార్మికులపై జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందంతో ప్రత్యేక రెస్క్యూతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లేబర్ ఆఫీసర్ శ్రీనివాసరావు వారి బృందం పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# తుఫాన్ హెచ్చరికలతో రైతన్నల గుండెల్లో గుబులు



వంగర, అక్టోబరు 23 (వార్త): రానున్న తుఫాన్ హెచ్చరికతో రైతుల గుండెల్లో గుబులు రేపుతుంది. ఇటీవల కురిసిన చిన్న, చిన్న, వర్షాలు, గాలులకు మండలంలో పలు గ్రామాల్లో వరి పంటలు ఇప్పటికే నేలకొరగటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇలా ఆందోళన చెందుతున్న సమయంలో మరలా తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో వరి రైతుల్లో వణుకు మొదలైంది. ప్రస్తుతం వరిచేని నేలకొరగటం వల్ల ఏమాత్రం చిన్నపాటి, గాలి వర్షం కురిసినా పూర్తిగా పంటపొలాల్లో నేల కొరిగిన వరి చేను పూర్తిగా పాడయ్యే ప్రమాదముందనటంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ప్రతీ ఏడాది కూడా ఎంతో కొంత నష్టపోతున్న రైతాంగం, మరలా ఈ తుఫాన్ హెచ్చరికతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఉత్తరాంధ్ర మీదగా వాయుగుండం దూసుకొస్తుందని దీనివల్ల ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీగాను, ఎంతో కొంత వర్షం కురిసే అవకాశం ఉందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించడంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. బుధవారం నుండియే మబ్బులు కమ్ముతుండటంతో ముఖ్యంగా వరి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ఈ మండలంలోని తలగాం, కొత్తవలస,కొప్పర,కొండ చాకరాపల్లి, కొప్పరవలస, బంగారువలస, మద్దివలస కొట్టిశ, లక్ష్మింపేట, ఎంఎస్ఆర్ పురం, వంగర, శివాం తదితర గ్రామాల్లో వరి చేలు పూర్తిగా నేలకొరిగిన చేలును చూస్తే ఎవరికైనా, నిద్ర పట్టదన్నది చెప్పకతప్పదు. వరి ఎదచేలు కొన్ని గ్రామాల్లో వారం, పది రోజుల్లో కోత దశకు చేరుకోగా, వాటి పరిస్థితి ఈ విదంగానే ఉండటం రైతుల దురదృష్టంగా చెప్పకతప్పదు. నేల కొరిగిన చేలు కొన్ని గ్రామాల్లో పొట్ట దశలో ఉంటుండగానే నేలకొరగటం రైతులు పరిస్థితి ఏ విధంగా ఉన్నదన్నది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రస్తుతం తుఫాన్ వల్ల గాలులు వీస్తే మరికొద్ది రోజుల్లో అక్కడక్కడ కోతకు సిద్ధంగా ఉన్న వరిచేలు నేల మట్టమై తీవ్ర నష్టానికి గురి కాక తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా అధికంగా వర్షాలు కురిస్తేవాగులు, వంకలు పొంగిపొర్లుతూ, పంటపొలాల్లో వరి చేలు మీదుగా నీరు చేరుట వల్ల వరి చేని పూర్తిగా ముంపునకు గురికావటం వల్ల పూర్తిగా రైతులు నష్టాలు బారిన పడక తప్పదని రైతులు భయానక వాతావరణంలో కొట్టు, మిట్టాడుతున్నారు. తూఫాన్ ప్రభావం ఎలా ఉంటుందో, రైతుల బతుకులు ఎలా మారనున్నాయో చూడవలసిందే. మరి ఆ భగ వంతుడు ఏమి చేస్తాడో దేవునికే ఎరుకని చెప్పక తప్పదు. ఈ గండం గట్టెక్కినట్లయితే కొంత వరకైనా కడుపు మంటలు తీరను న్నాయని, రైతులు కన్నీటి పర్యంతంతో చెబుతున్నారు.



# నీలయ్యవలసలో డయేరియా

వంగర, అక్టోబరు 23 (వార్త): వంగర మండలంలోని నీలయ్యవలస గ్రామంలో డయేరియా ఇరువురికి సోకింది.

బత్తిని శివ, అవినాశ్‌లకు డయేరియా వైరల్ ఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడుతుండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు.

విషయం తెలుసుకొన్న వైద్యాధికారులు ఆ గ్రామం చేరుకొని వైద్యసేవలు అందించారు. అయినప్పటకీ ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో రాజాం తరలించినట్లు డాక్టర్‌లు సమాచారం మేరకు తెలిసింది.

# కడుపునొప్పితో యువకుడు మృతి



వంగర, అక్టోబరు 23 (వార్త): వంగర మండలంలోని అరసాడ గ్రామానికి చెందిన గార రమేశ్ (30)పురుగులు మందు తాగి మరణించాడు. ఇటీవల కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం కడుపు నొప్పి తాళలేక పురుగులు మందు తాగటంతో విషయం తెలుసుకొన్న కుటుంబ సభ్యులు వైద్య సేవల కోసం రాజాం హాస్పటల్‌కు తరలించారు. అయినప్పటికీ అప్పటికే లోపల విషయం అంతా ఆవరించటంతో బుధవారం హాస్పటల్లో రమేష్ మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. వెంటనే శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించి పోస్ట్‌మార్టం చేశారు. కేసు నమోదు చేసినట్లు పోలీసుల సమాచారం.

# తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఎమ్మెల్యే కటౌట్ తొలగింపు



ఇచ్చాపురం, అక్టోబర్ 23 (వార్త): దానా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో బస్ స్టాండ్‌లో నాలుగు నెలల క్రితం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బెందళం అశోక్ భారీ కటౌట్‌ను స్వచ్ఛందంగా తొలగించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు స్టూడియో శేఖర్ ఈ కటౌట్‌ను తొలగించారు. గతంలో గాలులకు ధ్వంసం కాగా ఈసారి తుఫాను వల్ల కటౌట్‌తో ఎటువంటి ప్రమాదం జరగకూడదని ముందస్తుగా తొలగించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు

# ప్రత్యేక చర్యలు

**జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు**
**పిజిఆర్ఎస్ ఫిర్యాదులు పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**
**పెండింగ్ కేసులు దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలి**
**జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**

శ్రీకాకుళం, అక్టోబరు 23 (వార్త): జిల్లా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించి, గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజా ఫిర్యాదులు, ఎన్డిపిఎస్, సైబర్, ఎన్బిడౌబ్లు, ప్రాపర్టీ, క్రైమ్ అగైనిస్ట్ ఉమెన్ తదితర కేసులపై సమీక్షించి కేసుల దర్యాప్తు, పరిష్కారానికి పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన చెక్ పోస్టుల వద్ద పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, 24/7 నిరంతరం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి గంజాయి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని జిల్లా ఎస్పీ సూచించారు. రైల్వే, బస్ స్టేషన్లో, ముఖ్య కుడాలల్లో పోలీసు జాగిలాలు తో సోదాలు నిర్వహించి గంజాయి మూలాలను కనిపెట్టేందుకు చర్యలు తీసుకో వాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞనాన్ని ఉపయోగించి పెండింగ్ సైబర్ కేసుల దర్యాప్తుని సకాలంలో పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 1930, సైబర్ పోర్టల్ ద్వారా రిపోర్టు ప్రకారం కేసులు దర్యాప్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంకల్పం యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కళాశాల, పాఠశాల విద్యార్థులు కు సైబర్ నేరాలపై, మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్ర భావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. 2023 ఏడాదికి ముందు పెండింగ్ కేసులు యొక్క కేసు స్టేజ్ ఆరా తీసి, దర్యాప్తు వేగవంతంగా పూర్తి స్థాయిలో జరిపి పెండింగ్ కేసులు తంగించాలని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రతి పిర్యాదిని చట్ట పరిధిలో విచారణ జరిపి, పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఫిర్యాదుదారులు పూర్తి స్థాయిలో సంతృప్తి పొందేలా చర్యలు చేపట్టి, వివరాలను నిర్ణీత సమయంలో నివేదిక ఆధారంగా అందజేయాలని




సూచించారు.ఫిర్యాదులు పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.ప్రతి రోజు గ్రామాల్లో సందర్శించి గ్రామస్థులతో మమేకమై శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు వివరాలను సేకరించి అలాంటి వారిపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.రౌడి షీట్ గల వ్యక్తుల కదలికల పై దృష్టి కేంద్రీకరించి ఏటువంటి అల్లర్లు, గొడవలు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కేసులో దర్యాప్తు పూర్తి అయిన అనంతరం అన్ని రకాల ధృవీకరణ పత్రాలను కేసు రికార్డుకు జోడించి కోర్టులో అభియోగా పత్రాలు సమర్పించాలన్నారు. ప్రాధాన్యత కేసులు త్వరితగతిన విచారానికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. క్రైమ్ అగైనిస్ట్ ఉమెన్ కేసులలో సకాలంలో సమాగ్రంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని,దోషులకు శిక్ష పడే విధంగా చూడాలన్నారు. రాత్రి వేళలో పకడ్బందీగా విధులు నిర్వర్తించి కొత్త, అనుమానిత వ్యక్తులు తారస పడితే వివరాలను ఆరా తీయాలని అని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న ప్రాపర్టీ నేరాలపై దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసులు ఛేదించాలని పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో డీఎస్పీలు సి హెచ్ వివేకానంద, ప్రసాద్ రావు, పరిపాలన అధికారి సి హెచ్ గోపీ నాథ్, జిల్లాలో సిఐలు ఇమ్మానియల్ రాజు, అవతారం, పైడిపు నాయడు, ఉమా మహేశ్వ రరావు, అదాం, చంద్ర మౌళి, కృష్ణారావు, సత్య నారాయణ, తిరుపతి రావు, విజయ కుమార్, రామారావు, చిన్నం నాయడు, మంగ రాజు, ప్రసాద్రావు, నాగరాజు, శ్రీనివాస్, జె.శ్రీనివాసరావు, త్రినేత్రి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్ఐలు పాల్గొన్నారు.



# పలాసలో అత్యాచార నిందితుల అరెస్ట్




## పలాసలో జరిగిన ఘటనను ఛేదించిన పోలీసులు

శ్రీకాకుళం, అక్టోబర్ 23 (వార్త): పలాసలో ఇటీవల ఇద్దరు బాలికలపై అత్యాచారం చేసిన నిందితులను ఎట్టకేలకు కాశీబుగ్గ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ నెల 19న తన పుట్టిన రోజు సందర్భంగా పలాసకు చెందిన రాజమహేంద్ర సాయి అనే యువకుడు స్నేహితులైన రాధా మోహన్రావు, పైల శివతో కలిసి పార్టీకి వెళ్లేందుకు సిద్ధమయ్యాడని, శివ కారు డ్రైవర్. తనకు తెలిసిన వ్యక్తి వద్ద కారు తీసుకుని.. ఆ ముగ్గురితోపాటు సాయి స్నేహితురాలైన ఇద్దరు బాలికలను తీసుకుని పార్టీకి వెళ్లారన్నారు. జగనన్న కాలనీలోని ఓ ఇంట్లో పార్టీ చేసుకుని, ఆ ముగ్గురు యువకులు మద్యం సేవించి.. ఇద్దరి బాలికలపై అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. అనంతరం వారిని అదేకారులో ఇంటి వద్ద విడిచిపెట్టి వెళ్లిపోయారన్నారు. ఓ బాలిక జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పగా.. తొలుత పరువు పోతుందని భయపడి విషయాన్ని గోప్యంగా ఉంచారన్నారు. 21న బాలిక తల్లి కాశీబుగ్గ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు ఏఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ మోహనరావు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని, విచారణలో ఆ ముగ్గురు యువకులు నేరం అంగీకరించడంతో వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని ఎస్పీ తెలిపారు.సమావేశంలో ఏఎస్పీ (క్రైం) పి.శ్రీనివాసరావు, కాశీబుగ్గ సీఐ దాడి మోహనరావు, ఎస్బీ సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు పాల్గొన్నారు.

## దమ్మలవీధి, బాకర్సాహెబ్‌పేటలో వార్

## ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



శ్రీకాకుళం, అక్టోబర్ 23 (వార్త):శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధిలో మద్యం మత్తులో రౌడీషీటర్ వండాన ఢిల్లీశ్వరరావు అలియాస్ ఢిల్లీ అనే వ్యక్తి స్థానికులతో తగాదా పడ్డాడు. దీంతో అక్కడి ప్రజలు 112కి ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. రౌడీషీటర్ ఢిల్లిని స్టేషన్కు తీసుకువచ్చి అతడిపై ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేశారు. అలాగే నగరంలోని బాకర్సాహెబ్‌పేటకు చెందిన బద్రి త్రినాథ రావు కూడా మద్యం తాగి వీధిలో అల్లర్లు సృష్టించడంతో స్థానికులు 112కి ఫిర్యాదు చేశారు. వన్టేన్ పోలీసులు అక్కడకు చేరుకుని త్రినాథరావును స్టేషన్కు తరలించి అతడిపై ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేశారు. వీరిద్దరిని బుధవారం పోలీసులు కోర్టులో హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.



# అతి వేగం కొంప ముంచింది



## 80 ఫీట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

శ్రీకాకుళం, అక్టోబర్ 23 (వార్త): అతి వేగం ఓ వ్యక్తి కొంప ముంచింది. శ్రీకాకుళంలో 80 ఫీట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన చాణుక్య (26) తన స్నేహితుడితో కలిసి 80 అడుగుల రోడ్డులో టీ తాగుతున్నారు. అయితే స్నేహితుడి వద్ద ద్విచక్ర వాహనం నడిపేందుకు తీసుకుని వెళ్తుండగా కేంద్ర మంత్రి నివాసం వద్ద గల ఓ మలుపులో కారును అతివేగంతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో చాణుక్య అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సీఐ నాగరాజు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ నాగరాజు తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 'దోమపోటు నివారణకు చర్యలు చేపట్టండి'



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** ఖరీఫ్ వరి పంటలో సుడి దోమ ఉధృతి పెరుగుతోందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని వ్యవసాయ శాఖ అధికారిణి సునీత తెలిపారు. బుధవారం ఆమె నరసన్నపేట మండలం గొట్టిపల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో రైతులు సుడిదోమ ఎక్కువగా విజృంభిస్తుందని, సస్యరక్షణ చర్యలు చేపట్టగలిగితే వ్యాధి నివారణ సాధ్యమని ఆమె తెలిపారు.

# సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### -ఎంఎల్ఏ గౌతు శిరీష



**మందస, అక్టోబర్ 23 (వార్త):** సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. బుధవారం ఆమె మందస మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నాం న్నారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేశారన్నారు. నియోజకవర్గంలో చాలా రోడ్లకు శంకుస్థాపన చేశామని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గత పాలనలో అభివృద్ధి అనే పదం లేదని, కేవలం దోచుకోవడం, దండుకోవడం తప్ప ప్రజల కష్టాలను సమస్యలను తీర్చే నాథుడే కరువయ్యారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిన జగన్మోహన్ రెడ్డి వైఖరితో ఆర్థికంగా వెనుకబడిందన్నారు. చంద్రబాబు ఎన్నికల ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని మేజర్ సమస్యలపై దృష్టి పెట్టామని, ఇటీవల ముఖ్యమంత్రికి సమస్యలపై వివరించామన్నారు. వీటికి నిధులు త్వరలో మంజూరు చేస్తామన్నారన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవుతూ అభివృద్ధి పనుల్లో పాలుపంచుకోవాలన్నారు. హరిపురం, బైరిసారంగపురం, జిల్లుండ, సిరిపురం, కృష్ణాపురం, తాళ్ళగురంటి పంచాయతీ చిన్నకోస్టా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మందస మండల అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణరెడ్డి, పంచాయతీ రాజ్ డీఈ గొర్లె రవిబాబు, పంచాయతీ రాజ్ ఇంజనీర్ యామిని, ఆయా సచివాలయాల సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మధ్యాహ్న భోజనం'పై ఫిర్యాదు..దర్యాప్తు



**మందస, అక్టోబర్ 23(వార్త):** మందస మండలంలోని బెల్లుపటియా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు మందస మండల విద్యాశాఖాధికారులు ఎం.లక్ష్మణరావు-1, ఎం.భాస్కరరావు-2 ఆ పాఠశాలను బుధవారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసనా ప్రక్రియలు, ఇతర అంశాలు పరిశీలించారు. విద్యార్థులు బాగా చదవడం, రాయడం చేస్తున్నట్టు గుర్తించారు. పిల్లలు చేసే కృత్యాలు, రాసే పరీక్ష పేపర్లు పరిశీలించి సంతృప్తి చేశారు. మధ్యాహ్న భోజనంపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ, పర్యవేక్షణ చేశారు. రైస్ సక్రమంగా ఉండకలేదని, రుచిగా లేదని, అది తింటే కడుపు నొప్పి వస్తుందని విద్యార్థులు తెలిపారు. బంగాళదుంప కుర్మా చాలీచాలనదిగా ఉంటోందని, విద్యార్థులలో కొంతమందికి సరిపోలేదని, వంట ఏజెన్సీ విద్యార్థులతో అభిమానంగా ఉండడంలేదని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వం స్టీల్ వంట పాత్రలు ఉపయోగించకుండా, సిల్వర్ పాత్రలతో వండుతున్నారని, వంట ఏజెన్సీ .. ప్రధానోపాధ్యాయుడు ఇచ్చే ఆదేశాలను, సూచనలను పాటించడం లేదని, పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు వైకుంఠబెహరా తెలిపారని ఎంఈవోలు చెప్పారు. వంట ఏజెన్సీ మాట్లాడి ఇటువంటి తప్పు చేసినట్లయితే భవిష్యత్‌లో చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది ఉన్నారు.



# సభ్యత్వ నమోదులో చురుగ్గా పాల్గొనండి

### -టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపు

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** సారవకోట మండలం అడ్డపనస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల స్థాయి విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 26 నుంచి పార్టీ సభ్యత్వం ప్రారంభిస్తామని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఇప్పుడు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అత్యంత సులభంగా చేసుకోవచ్చని, ప్రతి క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇన్చార్జి, ముఖ్య నాయకులు బాధ్యతగా తీసుకొని గ్రామాల్లో సభ్యత్వం నమోదు చురుకుగా చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో రాష్ట్రంలో నరసన్నపేట నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాలన్నారు. ఎప్పటిలాగా 100 రూపాయలు చెల్లిస్తే సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు పార్టీ పెంచిందన్నారు. చనిపోయినకార్యకర్తలకు రూ.10,000 లు మట్టి ఖర్చులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, మండల పరిషత్ అధ్యక్షుడు చిన్నాల కూర్మినాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిటీ ఇంచార్జిలు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** తమ్మయ్యపేట కాలనీలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని సీహెచ్‌వో పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన స్థానికులను పరీక్షించి, ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడితే వెంటనే స్థానిక ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు. అశ్రద్ధ వహించకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** తమ్మయ్య పేట ఎంపీపీ స్కూల్ను బుధవారం ఎంఈఓ1 మాధవరావు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం పనితీరును పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. రుచికరంగా, వేడి వేడి ఆహార పదార్థాలను విద్యార్థులకు వండి పెట్టాలని కోరారు. కిచెన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తద్వారా ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు.

## కళ్లతో జాగ్రత్త తప్పనిసరి



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** టెక్కలపాడు, గొల్లపేట గ్రామాల పాఠశాలల్లో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని కంటి వైద్యులు డా.రాజు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా 86 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా ముగ్గురిని కళ్లద్దాల కోసం రిఫర్ చేశామన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే కళ్ళపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** గుగ్గిలి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బుధవారం జలుమూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు వైద్యపరీక్షలు చేపట్టారు. జిల్లా వైద్య శాఖ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని హెల్త్ సూపర్‌వైజర్ చిన్న రాజులు తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన మందులను అందిస్తున్నామన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
గురువారం 24 అక్టోబర్ 2024


# సనాతన ధర్మంపై ఆదివాసీలకు మక్కువ



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు ఆదివాసీలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని రాష్ట్ర ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు వాబ యోగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన సారవకోటలో విలేఖరులతో మాట్లాడారు. ఇటీవల జలుమూరు మండలం మాకివలస గ్రామంలో శ్రీకూర్మ హరే రామ హరే కృష్ణ ప్రచారకులు చేసిన ఘటనపై నిరోత్తం ప్రభు చేసిన ప్రకటనపై ఆయన బదులిచ్చారు. తామెప్పుడూ సనాతన ధర్మానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** ఆర్.ముఖలింగం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించామని హెచ్‌ఎం రాఘవేంద్రరావు తెలిపారు. బుధవారం నిర్వహించిన ఈ పరీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల అచ్యుతాపురం గ్రామానికి చెందిన ఒకరు విద్యార్థులకు చిత్రలేఖనం మెటీరియల్ అందజేశారని చెప్పారు. ఈ మేరకు పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

## పాఠ్యాంశాల బోధన పరిశీలన



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఎంఈవో ఉప్పాడ శాంతారావు తెలిపారు. నరసన్నపేట మండలం జమ్ము పంచాయతీ శివరామపురం గ్రామంలోని న్యూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన తీరును సీఆర్‌ఎంటీల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. బుధవారం స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు రాజు ఆధ్వర్యంలో పాఠ్యాంశాల బోధన నిర్వహించారు.

## మెనూ ప్రకారం భోజనం ఉండాలి



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** నరసన్నపేట మండలం రెడ్డికి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజన సమయానికి మండల విద్యాశాఖ అధికారి యు.శాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలు తినే ఆహారం రుచికరంగా ప్రభుత్వ మెనూ ప్రకారం ఉండాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందనీ పిల్లల్ని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్‌ఎంటీ తదితరులు పాల్గొన్నారు.

## 'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** నరసన్నపేట మండలం బొరిగివలసలో బుధవారం వైద్య సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారని తెలుగు యువత మండల అధ్యక్షుడు తారక్ తెలిపారు. గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. అనంతరం గ్రామాన్ని సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యంగా ఉండాలని అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.



# సీర శాంతమ్మ సేవలు చిరస్మరణీయం



**మందస, అక్టోబర్ 23 (వార్త):** జగమంత కుటుంబాన్ని అందించి, పలువురికి మేలు చేసిన సీర శాంతమ్మ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మందస మండలంలోని జిల్లుండ పంచాయతీ డిమిరియా గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సీర ప్రసాద్ తల్లి సీర శాంతమ్మ ఇటీవల మరణించారు. ఆమె సంతాప సభ బుధవారం డిమిరియాలో జరిగింది. శాంతమ్మకు ఘన నివాళులర్పించిన అప్పలరాజు మాట్లాడుతూ న్యాయవాదులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులను సమాజానికి అందించిన శాంతమ్మ ఎంతోమందికి మేలు చేశారన్నారు. ఆమె మరణం తీరని లోటన్నారు. ఈ సందర్భంగా శాంతమ్మ కుటుంబసభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో శాంతమ్మ కుమారులు, కోడళ్లు సీర మంజుల, సీర నాగేశ్వరరావు, సరోజిని, సీర నాగభూషణ టరావు, గీతారాణి, సీర ప్రసాద్, శ్యామలసీర షణ్ముఖరావు, సంధ్యా టరాణి, కుమార్తెలు, అల్లుళ్లు వడిశ హేమలత, వడిశ బాలకృష్ణ, బూరగాన జయలక్ష్మి, రాఘవులు, మనుమలు జగన్, సంజీవు, జ్ఞానేశ్వరరావు, వినయ్‌కుమార్, మనుమరాళ్లు భారతి, శిరీషా, మనీషా, వర్ష, రిషిత, ప్రణీత, భవాని, ప్రియదర్శిని, పద్మజతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, దువ్వాడ మధుకేశ్వరరావు, వీంగున్నమ్మపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ, పార్టీ నాయకులు గుంపు జగదీష్, దువ్వు నారాయణ, పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.

# 'పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి'



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** చల్లవాని పేటలోని శ్రీ చందన కల్యాణ మండపంలో బుధవారం టీడీపీ మండల స్థాయి విస్తృత సమావేశం జడ్పీటీసీ సభ్యురాలు విజయశాంతి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, జలుమూరు మండల జడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, వెలమల రాజేంద్ర, చల్లపేట సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్ర, లింగాల సర్పంచ్ దుంగ సోంబాబు, శ్రీముఖలింగం సర్పంచ్ తమన్నగారి సతీష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గురువుబెల్లి ఝాన్సీ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫ్లెక్సీలు చింపిన వారిని పట్టిస్తే రూ.లక్ష బహుమతి

**మెళియాపుట్టి, అక్టోబర్ 23 (వార్త):** జనసేన పార్టీకి ఫ్లెక్సీ లను వివిధ గ్రామాలలో చించేసిన వ్యవహారం మళ్లీ తెర మీదకి వచ్చింది. జనసేన పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను చించిన వారి వివరాలను తెలియపరిస్తే వారికి లక్ష రూపాయలు బహుమతి ఇస్తామంటూ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రకటించారు. జనసేన పార్టీకి సంబంధిత ఫ్లెక్సీలను మంగళవారం రాత్రి జాడపల్లి పంచాయతీ పరిధిలో గల ఆకుల అమ్మ వారి ఆలయానికి సమీపంలో చించడంతో పాటు పాతపట్నం -మెళియా పుట్టి రహదారిలో మరో ఫ్లెక్సీని సైతం చించడంపై జనసైనికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. పలువురు జనసైనికులు మాట్లాడుతూ ఫ్లెక్సీలు చింపిన వారిని పట్టించిన వారికి లక్ష రూపాయలు బహుమతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆక తాయిలను గమనించి కఠినచర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** సమగ్ర భూ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో ఎటువంటి మార్పులు చేర్పులు ఉన్నా.. వాటిని సరిదిద్దేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సురేశ్ కుమార్ తెలిపారు. బుధవారం పోలాకి మండలం కొండ కొత్తపేటలో గ్రామసభను చేపట్టారు. 243 మంది రైతులకు సంబంధించిన భూ సర్వే ఇటీవల పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులపై నిర్లక్ష్యమేల!

**-నిరుపయోగంగా మూలుగుతున్న యంత్ర పరికరాలు**

**-మూలన పడిన జనరేటర్**

**-పట్టించుకోని అధికారులు**



**వంగర, అక్టోబర్ 23(వార్త):** వంగర తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంతో విలువైన ప్రభుత్వ ఆస్తులు, కొన్నేళ్లుగా మూలుగుతున్న పరికరాలను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అవి ఎందుకూ పనికి రాకుండా పాడైపోతున్నాయి. వంగరలో తహసీల్దార్ కార్యాలయానికి మంజూరైన జనరేటర్‌కు ఆలనా, పాలనా లేక మూలన పడి దర్శనమిస్తోంది. కొన్నేళ్ల క్రితం కార్యాలయంలో కంప్యూటర్ పనుల్లో జాప్యం నిరోధించడానికి కొన్నేళ్ల క్రితం జనరేటర్‌ను కేటాయించింది. అంతే గాకుండా ఏపీ స్కన్ పథకంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం అనుసంధానం చేసేందుకు ఆటోమేటిక్‌గా పనిచేసే యంత్రం అతికొద్ది రోజుల్లో మూలన చేరింది. కార్యాలయం ద్వారా ప్రజల పనుల కోసం ఎటువటంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ పరికరాన్ని కేటాయించగా, అనతికాలం లో ఆ జనరేటర్ మూలన పడిందన్న ఆరోపణలు ఉన్నాయి. వరదల సమయంలో మడ్డువలస రిజర్వాయర్, నాగావళిలో వినియోగించటానికి అధికంగా నీరున్న సమయాల్లో సేవలు అందించటానికి ప్రభుత్వం ఈ మండలానికి రెండు "మర" బోట్లు గత కొన్నేళ్ల క్రితం వంగర కు అందజేశారు. ఈ బోట్లు లో ఒక బోటు మడ్డువలస ప్రాజెక్ట్ ఐబీ ప్రాంగణంలో కొందరు ఆకతాయిలు తగలబెట్టగా, మరొక ఇంజిన్ బోటు వంగర తహసీల్దార్ కార్యాలయంవద్ద మూలన పడి ఉంది. బాధ్యతాయుతమైన విధుల నిర్వహణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా లక్షలు, కోట్లు వెచ్చిస్తున్నాయి.ఆ సంకల్పంతోనే ప్రభుత్వం పరికరాలను అందుబాటులోకి తెచ్చాయి. అవసరమైన సామగ్రిని వివిధ రూపాల్లో కొనుగోలుచేసి కార్యాలయాలకు సరఫరా చేస్తున్నారు. అలాంటి విలువైన పరికరాలను సద్వినియోగం చేసుకొక అధికారులు నిర్లక్ష్యం వల్ల మూలన చేరుతున్నాయని చెప్పక తప్పదు. ఎప్పటికప్పుడు చిన్నచిన్న మరమ్మతులు సకాలంలో చేపట్టక పోవటంతో విలువైన కార్యాలయాలకు, ప్రజలకు అవసరమైన జనరేటర్ తదితర వంటి సామగ్రి ఎందుకూ పనికి రాకుండా పాడవుతున్నాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# చీడ పీడల నివారణకు సస్య రక్షణ చర్యలు




**ఇచ్ఛాపురం, అక్టోబర్ 23(వార్త):** చీడ పీడల నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఏడీ జగన్మోహన్‌రావు అన్నారు. తేలుకుంచి డొంకురు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఆయన అధ్యక్షతన జరిగింది. రైతులకు ఎరువుల వాడకం, చీడ పీడల నివారణ చర్యలు, వ్యవసాయ యాంత్రీకరణ మొదలైన విషయాల గూర్చి తెలియజేశారు.

పొలాల్లో పొడ తెగులు, అగ్గి తెగులు, దోమ పోటు గమనించారు. అగ్గి తెగులుకు ట్రై సైక్లో జోల్120 గ్రాములు, పొడ తెగులుకు కాంటఫ్ ప్లస్ 400 ఎంఎల్, దోమపోటుకి ఏసీపీట్300 గ్రాములు ఎకరాకి రైతులు స్ప్రే చేసుకోవాల న్నారు. డొంకురు గ్రామంలో తుఫాన్ కారణంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. తెలియజేయడం జరిగినది. కార్యక్రమంలో సహాయ మండల వ్యవసాయ అధికారి భార్గవి, హార్టీకల్చర్ ఆఫీసర్, ఫిషరీస్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## 26న కిల్లోయిలో ..

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**మందస, అక్టోబర్ 23 (వార్త):** మందస మండలంలోని కొంకడాపుట్టి పంచాయతీ కిల్లోయి గ్రామంలో ఈ నెల26న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని సోషల్ వర్కర్ నాగేశ్వర జయరాం తెలిపారు. మందసకు చెందిన ఐకేర్ అండ్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యులతో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కిల్లోయిలోని హనుమాన్ ఆలయ ఆవరణలో జరుగుతుందన్నారు. అర్హులు శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరపబడతాయని, శుక్లం ఆపరేషన్‌కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ సలహా మేరకు కాటరాక్ట్ శస్త్ర చికిత్స (లెన్సు) అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేస్తారన్నారు. కంటి మీద కండ, మెల్ల కన్ను సరిచేయుట, కంటి శుక్లం ఉన్న పెద్దలకు, పిల్లలకు ఆర్యోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడుతుందని, కంటి దృష్టి లోపంతో(దగ్గర చూపు/దూరపు చూపు) ఇబ్బంది పడేవారికి కంటి అద్దములు తనిఖీ చేసి సరళమైన ధరలకు అందజేస్తామన్నారు. కంటి పరీక్ష చేసిన తర్వాత ఆపరేషన్ వారికి అదేరోజు తీసుకెళ్తారని, శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా వారి ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, రెండు జతలు దుస్తులు, కంచము, గ్లాసు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9490521350కు సంప్రదించాలని జయరాం కోరారు.



## మెరుగైన విద్యా బోధన అందించండి

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎంఈవో పేడాడ దాలినాయుడు తెలిపారు. బుధవారం నరసన్నపేట మండలం దూకులపాడు పంచాయతీ తండ్యాలవానిపేట ప్రాథమిక పాఠశాలలో ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలో అందిస్తున్న విద్యను మెలకువలతో అందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.

## మహిళలపై హత్యాచారాలు అరికట్టాలి



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు నిరోధించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి, కో కన్వీనర్ ఎ.మహాలక్ష్మి విమర్శించారు. బుధవారం నరసన్నపేట మండల కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళలకు భద్రత కల్పించాలని కోరారు.

## భూ సమస్యలు పరిష్కరిస్తాం



**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** సారవకోట మండలంలోని వాండ్రయి పంచాయతీ బెజ్జి గ్రామంలో బుధవారం భూ సమస్యలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఏ రెవెన్యూ గ్రామాల్లో గతంలో భూ రీ సర్వే చేపట్టారో ఆ గ్రామాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. రైతులు ఈ గ్రామ సభలలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## తుఫాన్‌పై అప్రమత్తం

**జలుమూరు, అక్టోబర్ 23(వార్త):** జిల్లాలో తుఫాన్ ప్రభావం ఉన్నట్లుగా జిల్లా అధికారులు తెలియజేశారని, దీనిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి సునీత సూచించారు. బుధవారం సాయంత్రం నరసన్నపేట మండలం చిక్కాలవలస పంచాయితీలోని రైతు సేవ కేంద్రంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పొలాల్లో నీరు నిలవ లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413